www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 1 మార్చి 2023



'ఎన్‌బికెఆర్' అక్రమాలు..!

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన జగనన్న విద్యాదీవెన అందడం లేదు. ప్రభుత్వ ఫీజుల చెల్లిస్తుందని కాలేజీలో చేరిన ఆ విద్యార్థులకు చేదు అనుభవం ఎదురైంది. ప్రభుత్వం జగనన్న దీవెన రాలేదు కనుక మీరైనా చెల్లించాలంటూ విద్యార్థులను సోమవారం ఉదయం కాలేజీ నుంచి గెంటేశారు. "ప్రజాశక్తి" వెలుగులోకి తెచ్చింది. ఉమ్మడి నెల్లూరు జిల్లా కోట మండలం, విద్యానగర్‌లోని నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి (ఎన్‌బికెఆర్) ఇంజినీరింగ్ కాలేజీలో ఈ సంఘటన జరిగింది. మంగళవారం మరింత రెచ్చిపోయారు. విద్యార్థులు కాలేజీకి వెళ్లగా అందరికి ఆఫ్‌సెంట్ వేసి, క్లాస్ నుంచి బయటకు పంపారు. డైరెక్టర్‌ను కలిస్తే, హెచ్‌ఒడి, అంటూ విద్యార్థులను ముప్పుతిప్పలు పెట్టారు. మీడియాకు విషయం తెలిసి వెళ్లడంతో హైరానా పడి అంతా అబద్ధమని బుకాయించారు. హెచ్‌ఒడి విద్యార్థుల వద్ద ఎప్పుడు ఫీజులు చెల్లిస్తారో హామీ పత్రాలు రాయించుకొని క్లాస్‌లకు అనుమతించారు.. మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి కుమారుడు, వైసిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఈ కాలేజీకి ఛైర్మన్‌గా ఉన్నారు..

- ○జగనన్న విద్యాదీవెన రాలేదని
- ○విద్యార్థులకు ముప్పుతిప్పలు
- ○ఆఫ్‌సెంట్‌వేసి మళ్లీ బయటకు పంపారు
- ○హామీ పత్రాలతో అనుమతి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి విద్యార్థుల కోసం జగనన్న విద్యాదీవెన పథకం ప్రవేశపెట్టింది. 2020 ఏప్రిల్ 28న ఈపథకం ప్రవేశపెట్టారు.ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి, మైనార్టీ, కాపు, ఇడబ్ల్యుఎస్, వికలాంగులకు ఈ పథకం కింద వందశాతం ఫీజు రాయితీలు అమలు చేస్తున్నారు .ప్రభుత్వం ఈపథకం కింద ఆయా కాలేజీలకు ఫీజు చెల్లించాల్సి ఉంది. కోట మండలం, విద్యానగర్ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాలు చదువుతోన్న నిరుపేద విద్యార్థులను ఆ కళశాల యజమాన్యం సోమవారం ఉదయం బయటకు గెంటేసింది. ఎన్‌బికెఆర్ డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, హెచ్‌ఒడి ఆరు గ్రూపులకు చెందిన వందల మంది విద్యార్థులను బయటకు పంపేశారు. మూడో సంవత్సరం ఇంజినీరింగ్ చదువుతోన్న ఇసిఇ 10 మంది, సిఎస్‌ఇ 13 మంది, మెకానిక్ 20 మంది, సివిల్ 12 మంది ఐటి అండ్ ఎఐడిఎస్ 6మందితో పాటు వందలాది మంది అన్ని గ్రూపుల్లో మూడు సంవత్సరాలు చదువుతోన్న విద్యార్థులను కాలేజీ నుంచి బయటకు గెంటేశారు. జగనన్న విద్యాదీవెనక పథకం తమకు రాలేదని, ప్రభుత్వం చెల్లించలేదు కనుక మీరే చెల్లించాలంటూ పట్టుబట్టారు.

విద్యార్థులకు తప్పని ముప్పుతిప్పలు..!

ఎన్‌బికెఆర్ ఇంజినీరింగ్ కాలేజీల యాజమాన్యం మంగళవారం విద్యార్థులను ముప్పుతిప్పలు పెట్టింది. సోమవారం జరిగిన సంఘటన మీడియాకు తెలియడంతో దిద్దుబాటు చర్యలకు దిగారు. స్థానిక మీడియా కాలేజీకు వెళ్లడంతో సిబ్బంది అడ్డుకున్నారు. లోనికి అనుమతించలేదు. మంగళవారం ఉదయం విద్యార్థులు కాలేజీకు వెళ్లినట్లు తెలిసింది. జగనన్న విద్యాదీవెన చెల్లించాల్సిన విద్యార్థులకు ఆఫ్‌సెంట్ వేసి బయటకు పంపారని సమాచారం. విద్యార్థులు డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డిని కలిశారు. "నేను చెబుతా ఫీజులు కట్టండి క్లాస్‌లకు వెళ్లండి." అని చెప్పి పంపారు. హెచ్‌ఒడి విద్యార్థులను క్లాస్‌లోకి అనుమతించలేదు. విషయం తెలుసుకున్న మీడియా కాలేజీకు రావడంతో యాజమాన్యం హడావుడి పడింది. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేశారు. చివరికి హెచ్‌ఒడిలు విద్యార్థులచే తెల్లకాగితాలపై హామీ పత్రాలపై రాయించుకున్నారు. తాము చెల్లిస్తామని, సమయం ఇచ్చి పత్రాలు అందజేశారు. దీంతో విద్యార్థులను క్లాస్‌లకు అనుమతించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాపితంగా బకాయిలున్న రూ.700 కోట్లు జగనన్న విద్యాదీవెన వాయిదా వేసింది. ప్రభుత్వం ఇవ్వకుపోయినా మీరే కట్టాలంటూ విద్యార్థుల మెడపై యాజన్యం కత్తిపెట్టింది.

యాజమాన్యం రాజకీయం..!

ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థుల భవిష్యత్తు గురించి మీడియా ప్రశ్నిస్తే దానిని యాజమాన్యం రాజకీయం చేసింది. తమ కాలేజీలో అలాంటివి ఏమీ జరగలేదని, రానున్న ఎంఎల్‌సి ఎన్నికల్లో గెలుపుకోసం ఇలాంటి ప్రచారం చేశారని డైరెక్టర్ డాక్టర్ వి. విజయకుమార్‌రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. తూర్పురాయలసీమ వైసిపి అభ్యర్థుల కోసం తమ ఛైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పనిచేస్తున్నారని, అందుకో ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని చెప్పారు. విద్యార్థులకు జరిగిన అన్యాయం గురించి మాట్లాడకుండా రాజకీయాలు తీసుకొచ్చి బుకాయించారు. మీడియా వల్ల తాత్కాలికంగా ఈ సమస్య పరిష్కారమైనా భవిష్యత్తులో ఏం చేస్తారో చూడాలి.

మీడియాతో మాట్లాడుతున్న డైరెక్టర్ డాక్టర్ వి. విజయకుమార్‌రెడ్డి

మాట్లాడుతున్న కమిషనర్ హరిత

పారిశుధ్య కార్మికుల రక్షణకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : సఫాయి మిత్ర సురక్షా ఛాలెంజ్ పథకం అమలులో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్ధేశించి మార్గదర్శకాలను నెల్లూరు నగర పాలక సంస్థలో పటిష్టంగా అమలు చేయాలని కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. కేంద్ర సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగంలో అధికారులతో కలిసి కమిషనర్ హాజరయ్యారు. ఈ కాన్ఫరెన్స్ లో భాగంగా పారిశుధ్య కార్మికుల రక్షణకై కేంద్ర మంత్రిత్వశాఖ ప్రతినిధులు నిర్దేశించిన సఫాయి మిత్ర సురక్షా మార్గదర్శకాల అమలును నెల్లూరు నగర పాలక సంస్థ లో అవలంబిస్తున్న విధివిధానాలను కమిషనర్ తెలిపారు. విధి నిర్వహణలో కార్మికుల ప్రాణ రక్షణతో పాటు, వారి కుటుంబాల జీవన భద్రతకై అమలుచేస్తున్న ప్రణాళికలను కమిషనర్ వివరించారు. ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈ లు సంజయ్, చంద్రయ్య పాల్గొన్నార

సమస్యలు పరిష్కరిస్తాం..!

-పశు సంవర్ధక శాఖ అధికారి మహేశ్వరుడు

-'ప్రజాశకి' వార్తకు స్పందన

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని పోకూరు 'పశు వైద్యశాలలో సమస్యలు – మరుగుదొడ్లు లేని వైనం' పేరుతో ఈనెల 27న నెల్లూరు జిల్లా ఎడిషన్లో కథనం ప్రచురితమైంది. ఆ కథనానికి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి మహేశ్వరుడు స్పందించారు. ఆర్ఐడిఎఫ్ నిధులు కేటాయిస్తే మరుగుదొడ్ల నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా కంప చెట్లు, చెత్తాచెదారం తొలగించేందుకు ఉపాధి హామీ పథకం, పంచాయతీ నిధులు సమకూర్చేలా అధికారులతో మాట్లాడతామని, తమకు సహకరిస్తే తగు చర్యలు తీసుకుంటామని వివరించారు.

పరిశోధనలపై దృష్టిసారించాలి

కలెక్టర్ చక్రధర్‌బాబు

మాట్లాడుతున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

ప్రజాశక్తి-నెల్లూరు

ఎంతో మంది శాస్త్ర వేత్తలు తమ పరిశోధనలు, ప్రతిభ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో భారత దేశ ఖ్యాతిని ఇనుమడింపజేశారని, నేటి యువత అటువంటి వారందరినీ స్ఫూర్తిగా తీసుకొని పరిశోధనలపై దష్టి సారించాల్సిన అవసరం వుందని కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో హౌస్ సర్జన్ విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఓరియెంటేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలుగా వైద్య విద్యను అభ్యసించి నేడు ప్రాక్టికల్ గా వైద్య విద్యను నేర్చుకునేందుకు హౌస్ సర్జన్ షిప్ లోకి అడుగిడుతున్న వైద్య విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. అయితే హౌస్ సర్జన్ విద్యార్థులకు కొన్ని పరిమితులు వుంటాయని వాటికి లోబడి సీనియర్ వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా కషి చేయాలన్నారు. వైద్య విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. శిద్దా నాయక్, ఎపిఎంఎస్‌ఐడిసి ఈ ఈ విజయభాస్కర్, ఆసుపత్రి అభివద్ధి సొసైటీ కోఆర్డినేటర్ సునంద, వివిధ విభాగాల హెచ్.ఒ.డి లు, హౌస్ సర్జన్ విద్యార్థులు పాల్గొన్నారు.

మామిడికి 'తామర' బెడద

- ○పిందెలు పుట్టని వైనం ○రైతుల ఆందోళన
- ○నివారణ పేరుతో అనుమతులు లేని ఫెస్టిసైడ్స్ విక్రయాలు
- ○దుకాణాలు లేకుండానే అమ్మకాలు ○రైతులను దగా చేస్తున్న వైనం

తామర పురుగు సోకిన తోట

ప్రజాశక్తి -కందుకూరు

మామిడి తోటలను వేపుకు తింటున్న తామర పురుగును ఆసరాగా చేసుకున్న ఎలాంటి అనుమతులు లేని బయో ఫెస్టిసైడ్స్ అమ్మకాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. కందుకూరు నియోజకవర్గంలో సుమారు 15వేల ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి. ఈ తోటలకు తామర పురుగు సోకింది. తామర పురుగు సోకిన మామిడి తోటలో పిందెలు పుట్టడం లేదు. తామర పురుగు పూతల నుంచి రసాన్ని పీల్చివేస్తుంది. దీంతో పిందెలు పడకుండానే మామిడి పూతలు నల్లగా మారి రాలిపోతున్నాయి. పిందెల కనిపించకుండా పోవడంతో పెద్ద ఎత్తున నష్టపోవాల్సి వస్తుందని మామిడి తోటల రైతులు వాపోతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని పురుగు మందుల వ్యాపారులు అక్రమంగా ఫెస్టిసైడ్స్ అమ్ముతున్నారు. ఈ మందులు కొట్టండి.. తామర పురుగు కనిపించదు అంటూ రైతులను వ్యాపారాలు ఉదరగొడుతున్నారు. నిజానికి వ్యాపారులు అమ్ముతున్న బయో పెస్టిసైడ్స్‌కు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేవు. అయినా 4,5 రకాల పేర్లతో వ్యాపారులు ఫెస్టిసైడ్స్ అమ్ముతున్నారు. కందుకూరు, గుడ్లూరు, ఉలవపాడు మండలాలలో ఈ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. సొమ్ము చేసుకోవాలనే ఉద్దేశ్యంతో పురుగుమందుల దుకాణాలు లేని కొందరు వ్యక్తులు కూడా అనధికారికంగా అమ్మకాలు ప్రారంభించారు. గుడ్లూరు మండలంలోని చిమిడిదిపాడుకు చెందిన ఓ రాజకీయ నాయకుడి కుటుంబం ఇలాగే దుకాణం లేకుండానే బయో పెస్టిసైడ్స్ భారీఎత్తున అమ్ముతోంది. ఈ రాజకీయ కుటుంబం ఇప్పటికే గుడ్లూరు, ఉలవపాడు మండలాలలో లక్షలాది రూపాయలు విలువ గల నకిలీ బయో పెస్టిసైడ్స్ అమ్మినట్లు తెలిసింది. దీనికి తోడు తామర పురుగు నిర్మూలనకు వినియోగించే రోగార్ వంటి పురుగుమందులు నకిలీవి అమ్ముతున్నారు. కందుకూరకు చెందిన ఒక అనధికారిక వ్యాపారి గుంటూరు నుంచి నకిలీ రోగార్ మందును తెప్పించి కందుకూరుతో పాటు గుడ్లూరు, ఉలవపాడు మండలాలలోని పురుగుమందుల దుకాణాలకు అమ్ముతున్నారు. నకిలీ మందులతో తామర పురుగు తగ్గకపోగా రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. వ్యవహారంపై సంబంధిత అధికారులు స్పందించి రైతులు నష్టపోకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరముందంటున్నారు.

మందులను పిచికారి చేస్తున్న దృశ్యం

మృతుల కుటుంబాలకు చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు :గత ఏడాది డిసెంబర్ 28న టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా కందుకూరులో జరిగిన తొక్కిసలాటలో 8 మంది మృతిచెందిన విషయం తెలిసిందే. ఆ సమయంలో టిడిపి తరపున పలువురు పార్టీ నేతలు ప్రకటించిన 22.5 లక్షల ఆర్థిక సహాయాన్ని ఇదివరకే బాధిత కుటుంబాలకు అందజేశారు. గుంటూరు జిల్లాకు చెందిన భాష్యం ప్రవీణ్ ప్రకటించిన లక్ష రూపాయలు, విజయనగరం జిల్లా బొబ్బిలి టిడిపి ఇన్‌ఛార్జి రంగారావు (బేబీ నాయన) ప్రకటించిన 50 వేలు విలువైన చెక్కులను మంగళవారం అందజేశారు. కందుకూరు లోని క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల వెంకట సుబ్బారావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు ఉన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయండి : సిపిఐ

కందుకూరు : మార్చి 2న సిపిఐ రాష్ట్ర సమితి తలపెట్టిన మహా ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు తెలిపారు. స్థానిక కోటారెడ్డి భవన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో సురేష్ బాబు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన జగనన్న ఇళ్ల స్థలాల్లో ఇళ్లు నిర్మించడానికి ప్రభుత్వం తక్షణమే రూ. 5 లక్షల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి మాలకొండయ్య మాట్లా డారు. ఎం లక్ష్మీనారాయణ, సీతారామయ్య పాల్గొన్నారు.

ఎంఎల్‌సి అభ్యర్థి విజయం కోరుతూ ప్రచారం

ప్రజాశక్తి -ఉలవపాడు టిడిపి ఎంఎల్‌సి అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గెలుపును కాంక్షిస్తూ కందుకూరు నియోజకవర్గంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వర రావు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఉలవపాడు మండలం, పెదపట్టపాలెంలో ప్రచారం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, రాచగర్ల శివ, సుదర్శి శ్రీను, రఘు, వాసు, తూపిలి అంకయ్య, రమణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం : ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలని మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు కోరారు. మండలంలోని ముత్యాలపాడు ,ముత్తంవారిపాలెం,లింగసముద్రం గ్రామాల్లో పార్టీ నేతలతో కలిసి మంగళవారం ప్రచారం నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి,మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, విశ్వనాధపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు, లింగసముద్రం గ్రామ టిడిపి అధ్యక్షులు గాలంకి ప్రసాద్,మండల తెలుగు యువత అధ్యక్షలు అడపా రంగయ్య,గొల్లపల్లి వెంకటేశ్వర్లు, పల్లపోతు వెంగళరావు ఉన్నారు.

భవన నిర్మాణాలలో నిబంధనలకు నీళ్లు : ఇంటూరి

ప్రజాశక్తి -కందుకూరు

కందుకూరు మున్సిపాలిటీలో భవనాలు నిర్మించుకునే విషయంలో సామాన్య ప్రజలకు ఒక న్యాయం.. వైసిపి వాళ్లకైతే మరో న్యాయం అధికారులు అమలు చేస్తున్నారని టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. పామూరు రోడ్డు మాస్టర్ ప్లాన్‌లో 60 అడుగుల రోడ్డుగా ఉందన్నారు. నిబంధనల ప్రకారం రోడ్డుకు ఇరువైపులా కొంత స్థలాన్ని భవనాలు నిర్మించుకునేవారు మున్సిపాలిటీకి రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందన్నారు. అయితే త్యాగరాజు స్వామి గుడి వద్ద నిర్మిస్తున్న గదలకు మున్సిపాలిటీ ఎలా అనుమతి ఇచ్చిందో అర్థం కావటం లేదన్నారు. రోడ్డు ఆనుకొని గదులు నిర్మించడం వెనక డబ్బులు చేతులు మారాయని ఆయన ఆరోపించారు. నాయకులు దామా మల్లేశ్వరరావు, జనిగర్ల నాగరాజు, ఎన్ వి సుబ్బారావు, గోచిపాతల మోషే, కూనం నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థుల విజయం కోరుతూ

ముమ్మర ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు : ఎంఎల్‌సి ఎన్నికల్ల పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలింపించాలని కోరుతూ నగరంలో పలు ప్రాంతాల్లో ప్రజాసంఘాలు ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి ప్రతి ఒక్క ఓటరు పిడిఎఫ్‌ఎంఎల్‌సి అభ్యర్థులకు ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. రూరల్ 30 వ డివిజన్ కొత్తూరు అరుంధతి వాడ ప్రాంతంలో పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సిగా పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వర రెడ్డికి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానానికి పోటీ చేస్తున్న పోక్కిరెడ్డి బాబురెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు కండె కోటేశ్వరరావు, మాజీ సర్పంచి కండె శ్రీనివాసులు శాఖ కార్యదర్శి ఖయ్యూం, పొత్తూరు రమణయ్య, నరికే దశయ్య తదితరులు పాల్గొన్నారు. మద్రాసు బస్టాండ్ సమీపంలోని కూరగాయల మార్కెట్‌లో లోడింగ్ , అన్‌లోడింగ్ విభాగాల ముఠా యూనియన్ సర్వ సభ్య సమావేశం సిఐటియు నాయకులు నిర్వహించారు. మూలాపేట సిపిఎం శాఖ పరిధిలో చమ్ముండి వారి తోట ఏరియాలో ప్రజా సంఘాల నాయకులు ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. అంజి రెడ్డి , ఎం నాగేశ్వరావు, నజీర్ , మస్తానయ్య ,శరవణ , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అరవింద్ నగర్ ప్రాంతంలో ఎంఎల్‌సి ఎన్నికల్లో పోటీ చేస్తున్న పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆటో స్టాండ్ సిఐటియు శాఖ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రూరల్ ఆటో కార్మిక సంఘం కార్యదర్శి సుధాకర్ రూరల్ ఆటో శాఖ కార్యదర్శి టి, వెంకీ ఆర్‌టిసి స్టాండ్ సభ్యులు అంకయ్యా, జనార్ధన్, బాషా పాల్గొన్నారు. 29వ డివిజన్ పరిధిలో ప్రజా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు.

తోటపల్లిగూడూరు :ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ఆశా వర్కర్స్ జిల్లా ట్రెజరర్ మధుసూదనమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం తోటపల్లిగూడూరు మండలం ముంగల దొరువు గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జరిగింది. సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, సిటీఐయు మండల కార్యదర్శి మారుబోయిన రాజా ల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మధుసూదన మ్మ పాల్గొన్నారు. సిపిఎం, సిఐటియు, అనుబంధ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఉలవపాడు : మార్చి 13న జరిగే ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సిఐటియు, యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉలవపాడు మండలంలో 2 దళాల ద్వారా ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థలలో, సచివాలయాల్లో గిరిజన గురుకుల పాఠశాలలు, కేజీబివి విద్యాసంస్థల్లో విస్తతంగా ప్రచారం నిర్వహించారు. సిఐటియు నెల్లూరు జిల్లా నాయకులు జివిబికుమార్, ఉలవపాడు మండల కార్యదర్శి ఎస్‌డి గౌస్ బాషా, యూటీఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఏ. గోపాల్ రెడ్డి, యుటిఎఫ్ ఉలవపాడు మండల మండల అధ్యక్ష, కార్యదర్శులు జి. నాగేంద్రకుమార్, ఎస్.జాలయ్య, బి.కోటేశ్వరరావు, ఎం.శ్రీనివాస్, భాస్కర్ రాజా పాల్గొన్నారు.

తోటపల్లి గూడూరులో..

నెల్లూరులో...

ఉలవపాడులో...

ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

నెల్లూరు : పలు పాఠశాలల్లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెంకటాచలం మండలం, కసుమూరు గ్రామానికి చెందిన జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అద్యక్షులు డాక్టర్ ఎంవి రమణయ్య పాల్గొని నిత్యజీవితంలో 'మన విశ్వాసాలు.. వాటి వెనుక దాగిన వాస్తవాలు' అన్న అంశంపైా ప్రసంగించారు.

శేషు ఇంగ్లీషు మీడియం స్కూల్లో.. బుజ బుజ నెల్లూరు ప్రాంతంలోని శేషు ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యా వైజ్ఞానిక సదస్సు నిర్వహించారు. పిల్లలు చేసిన నమూనాలు ప్రయోగాలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. స్కూల్ కరస్పాండెంట్ శేషు మాట్లాడారు.

సర్ సి.వి.రామన్ సైన్స్ సెంటర్‌లో.. జె డి ఆర్. ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన సర్.సి.వి.రామన్ సైన్స్ సెంటర్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సర్.సి.వి.రామన్ విగ్రహానికి చలంచర్ల భాస్కర్ రెడ్డి పూలమాల వేశారు. సైన్సుదినోత్సవం ప్రాధాన్యత పై గౌస్ భాషా ప్రసంగించారు. కె.యస్.ఆర్. పాఠశాల బాలికలు ,ఉపాధ్యాయులు ,శ్రీ కష్ణ ,భోగేశ్వరావు ,సెక్రటరీ సూర్యప్రకాష్, కె కోటేశ్వరరావు పాల్గొన్నారు. కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సైన్స్ డే నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు 40 ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు.

రామకృష్ణ ఆర్చిడ్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో..

రామకష్ణ ఆర్చిడ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థులు చేసిన సజనాత్మక ప్రయోగాలు ఎంతో అలరించాయి. శ్రీరా మరాజు చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు నెహ్రూ యువకేంద్ర జిల్లా అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడారు.అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వై. వి. పూర్ణ చంద్రరావు, కరెస్పాండెంట్ సి. శశిధర్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు, ప్రిన్సిపాల్ అతహర్ పాల్గొన్నారు.

పొదలకూరు : పట్టణంలోని డిఎన్ ఆర్ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. సైన్స్ ఉపాధ్యాయుడు ఏ.వి.సుధాకర్ మాట్లాడారు. సైన్స్ విశిష్టతను వివరించార. అమరావతి పాఠశాల లో నేడు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సర్ సి.వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి వైజ్ఞానిక ప్రదర్శనను కరెస్పాండంట్ ప్రారంభించారు. విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కరస్పాండెంట్ కే. సురేష్ మాట్లాడారు.

తోటపల్లిగూడూరు :తోటపల్లిగూడూరు మండలం లోని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం సైన్స్ దినోత్సవం వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సౌత్ ఆములూరులోని ప్రాథమికొన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా సర్పంచ్ చెరుకూరు సరళ కుమారి హాజరయ్యారు.

ఉలవపాడు :మండలంలోని కేంద్రం శ్రీ సాయి హై స్కూల్లో సైన్స్ డే నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఎన్ ప్రసాద్ పేర్కొన్నారు. విద్యార్థులు చేసిన సైన్స్ ప్రాజెక్ట్‌లను వివరంగా అడిగి తెలుసుకున్నారు. శ్రీ సాయి స్కూల్ సెక్రెటరీ, కరస్పాండెంట్ కేశవరపు శేషమ్మ పాల్గన్నారు.

ప్రజాశక్తి -కందుకూరు : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవరచు కోవాలని టిఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్ రవి కుమార్ పేర్కొన్నారు. భౌతిక శాస్త్ర అధ్యాపకులు డా. ఎన్ వి శ్రీహరి మాట్లాడారు. జంతు శాస్త్ర విభాగం ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఇంకా వైస్ ప్రిన్సిపాల్ డా. ఏడుకొండలు నరేంద్ర, ఐక్యుఏసి కోఆర్డినేటర్, డా. పి రాజగోపాల్, బి కమల బాబు, డా. తిరుపతి స్వామి, డా. అనూష, డా. హనుమంతరావు, కష్ణ శర్మ మాట్లాడారు. సంస్కృతి స్కూల్లో మంగళవారం సైన్స్ దినోత్సవం జరిగింది. 6 నుంచి 10వతరగతి వరకు విద్యార్థులు పాల్గొని వివిధ ప్రయో గశాలను మిగతా విద్యార్థులకు వచ్చిన తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులుకు ఇంగ్లీష్‌లో వివరించారు. ప్రమోగాల స్టాల్స్‌ను స్కూల్ ఛైర్మన్ కొంకా చంద్రశేఖర్ ప్రారంభించారు. బహుమ తులను ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ మన్నెం యల్లయ్య నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ పువ్వాడి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఆక్సఫర్డ్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల ఛైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడారు. కరెస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు ,కళాశాల డైరెక్టర్ నరేంద్రబాబు, ప్రిన్సిపాల్స్ రామరావు, మల్లికార్జున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కోవూరు రోడ్డులోని స్థానిక నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో ప్రిన్సిపాల్ సుభాని ఆధ్వర్యంలో సైన్స్ డేను వైభవంగా నిర్వహించారు. విశ్రాంత డిప్యూటీ డిఇఒ ఎం రాంబాబు మాట్లాడారు. నారాయణ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ ఎజీఎం పెద్దిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆశా క్రాంతి, అక్కడమీక్ డీన్ గోపాల్ పాల్గొన్నారు.



కందుకూరులో...

ప్రజలపై భారాలు మోపిన కేంద్రం

ప్రజాశక్తి -కందుకూరు : పట్టణంలోని ఎల్‌ఐసి కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ,ప్రభుత్వ రంగం –ప్రయివే టీకరణ– ప్రజలపై దాని ప్రభావం అనే అంశం పైన మంగళ వారం సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఐసిఈయు అధ్యక్షుడు సాయినాథ్ సింగ్, మల్లికార్జున అధ్యక్షత వహించారు. సిఐటియు పూర్వ జిల్లా నాయకులు వై సిద్దయ్య పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉద్యోగులకు, ప్రజలపై భారాలు పడే విధంగా ఉందన్నారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కె సల్మా మాట్లాడారు. సిఐటియు పట్టణ అధ్యక్షుడు టి రామ్మూర్తి ,అంగనవాడి నాయకులు ఏ అనురాధ, ఐసిఇయు నాయకులు షబ్బీర్ ,వైస్ ప్రెసిడెంట్ రాఘవ, సిఐటియు నేతలు ఎస్‌ఎ గౌస్, డిఎం రాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వై సిద్ధయ్య

పెరటి కోళ్లు పంపిణీ

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ తరుపున వైఎస్ఆర్ క్రాంతి పధం పొదుపు మహిళలకు 100 యూనిట్లు కోళ్లను పంపిణీ చేశారు.మంగళవారం పెదపవని రైతు భరోసా కేంద్రం వద్ద జిల్లా జీవనోపాధుల డిపిఎం డాక్టర్ పి.భానుప్రసాద్ పొదుపు మహిళలకు అందజేశారు. ఆయన మాట్లాడారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు రమణమ్మ, ఎపిఎం సింహాద్రిరావు,సిసిలు నారయణమ్మ, జయంతి, మాధవరావు, మాధవ తదితరులు ఉన్నారు.

3న ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

తోటపల్లిగూడూరు : నిరుద్యోగ యువతకు ఓ ప్రయివేట్ సంస్థ ప్రతినిధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. మండలం మాచర్లవారిపాలెం గ్రామానికి చెందిన ప్రారిశ్రామిక వేత్త, విద్యాదాత నాయుడు ఆదికేశవుల రెడ్డి ఎన్.డి.ఆర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ (చెన్నై)లో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆదికేశవుల రెడ్డి మాట్లాడుతూ తన తల్లి నాయుడు నాగేశ్వరమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఈ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. 3న ఉదయం 10.30 గంటలకు ఎస్ఎన్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఆధికేశవుల రెడ్డి తెలిపారు.

నగదు అపహరణ కేసులో

నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి -గుడ్లూరు :నగదు అపహరణపై కేసులో నిందితుడిని అరెస్టు చేశారు. పోలీసులు వివరాల మేరకు కావలిలోని కచేరి మెట్టలో నివాసముంటున్న మహ్మద్ అబ్దుల్ అసర్ కారు డ్రైవర్. అసర్ కారులో తుమ్మలపెంటకు చెందిన వాయిల సీనయ్య, గోపాల్ రెడ్డిని ఎక్కించుకున్నారు. గోపాల్ రెడ్డి గుడ్లూరు మండలం నర్సాపురంలో ఉన్న మామిడి తోట చూసి కాపు కొనుగోలు చేసేందుకు శీనయ్యతో కలిసి తోట వద్దకు అబ్దుల్ అసర్ కారులో బయలుదేరారు. పంట కొనుగోలు చేయడానికి తెచ్చిన రూ. 2.50 లక్షలు కారులోనే పెట్టి వారు మామిడి తోటలోకి వెళ్లారు. ఆ సమయంలో కారు డ్రైవర్ మహ్మద్ అబ్దుల్ తస్కరించాడు. పక్కనే ఉన్న చెరువులో దాచి పెట్టాడు. గోపాల్ రెడ్డి. సీనయ్య వచ్చేసరికి కారులో కాగితాలు పెట్టి నిప్పంటించతో పొగలు చెలరేగాయి. కారు కాలిపోయిందని సాకు చెప్పి అక్కడి నుంచి మహ్మద్ అసర్ వెళ్ళిపోయాడు. ఆ కారులో పెట్టిన డబ్బు కోసం చూడగా అక్కడ నగదు కనిపిం చలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు కేసు నమోదు చేశారు. గాలింపు చేపట్టిన పోలీసులకు నిందితుడిని అరెస్టు చేశారు. అప్పటికే నిందితుడు రూ. 18 వేలు ఖర్చు చేశాడు. మిగతా నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

చదువుతోపాటు క్రీడలూ అవసరం

ప్రజాశక్తి-కోవూరు : ఇటీవల రాజమండ్రిలో జరిగిన రాష్ట్రస్థాయి సూనకల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలలో తొలిసారిగా పాల్గొన్న జిల్లా విద్యార్థులను ప్రత్యేకంగా చొరవ తీసుకొని అండర్ -19 అండర్-17 విభాగాలలో 12 పతకాలను సాధించి జిల్లా పేరును మరింత ఇనుమడింప చేశారని జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని పేర్కొన్నారు. కోవూరు బాలిక ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆమె పతకాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ పతకాలు సాధించిన 12 మందిలో 8 మంది ఈ పాఠశాల విద్యార్థులు కావడం అభినందనీయమన్నారు. ఎంతో ప్రతిభతో పతకాలు సాధించేందుకు తోడ్పడిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవిక, ప్రధానోపాధ్యాయురాలు నరసింహమూర్తిలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ రహీమ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాటుసారా స్వాధీనం

ప్రజాశక్తి-అల్లూరు : ఇస్కపల్లి క్రాస్‌రోడ్డు వద్ద సోమవారం రాత్రి ఆవుల వెంకటావు అనే వ్యక్తి వద్ద 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు మంగళవారం కోవూరు సెబ్ సిఐ నరహరి రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలదంకి మండలం కొత్తూరు, కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన నిందితుడు, అతని స్నేహితుడైన మల్లి ప్రేమ్ వద్ద రూ.2 వేలకు 10 లీటర్ల నాటు సారా కొనుగోలు చేసినట్లు తెలిపారన్నారు. తనిఖీలు నిర్వహిస్తూ ఉండగా బైకుపై తెల్లక్యాన్లో తీసుకు వెళ్తూ ఉండగా అతను ప్రశ్నించడంతో సారా ఉందని తెలపడంతో అదుపులోకి తీసుకున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

సబ్‌జైల్లో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి : స్థానిక సబ్ జైల్లో మంగళవారం మండల న్యాయ సేవాధికార సంస్థ (లోక్ అదాలత్) ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా కావలి లోక్ అదాలత్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ ముఖ్య అతిథిగా హాజరై, అక్కడ ఉన్న ఖైదీలకు కొన్ని చట్టాలను వివరించారు. అలాగే సమాజంలో చెడు ప్రభావాలను విడిచి మంచిగా మెలగాలని తెలిపారు. లీగల్ ఎయిడ్ మెంబర్, న్యాయవాది ఐ.సాయి ప్రసాద్, న్యాయ వాది నరసింహారావు, సూపరింటెండెంట్ చిన్నయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ పంపిణీకి ఏర్పాట్లు సిద్ధం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండలంలో 1వ తేదీన జరిగే పెన్షన్ పంపిణీకి అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని ఎంపిడిఒ సి.శ్రీనివాసులు తెలియజేశారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో సంక్షేమ సహాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ మొత్తం 4946 మందికి రూ.1,37,07,000 బుధవారం నుంచి పింఛన్ల పంపిణీ చేయాలని తెలిపారు. సమావేశంలో వివిధ సంక్షేమ సహాయకులు పాల్గొన్నారు.

విజయ్‌కుమార్‌కు రాష్ట్రస్థాయి పదవి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ఎంపిపి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో పున్నూరు గ్రామానికి చెందిన వైసిపి నేత డిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్‌కు ఎపిఎస్‌డిఎంఎ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాపూరు వైసిపి నాయకులు ముంగర శ్రీకాంత్ యాదవ్ మంగళవారం ఆయన స్వగృహంలో కలిసి ఆయనను సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతోపాటు కోవూరు నియోజకవర్గంలోని పలువురు నేతలు పాల్గొని ఆయనకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి నేతలు, సునీల్, వెంకీ, కృష్ణ, శ్రీహరి, ప్రసాద్, పురంధర్, తదితరులు పాల్గొన్నారు.

చెరువుల వద్ద ఎస్ఐ పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు : జిల్లా ఎస్‌పి విజయరావు ఆదేశాల మేరకు మండలంలోని పలు చెరువులను, బావులను ఎస్ఐ విశ్వనాథరెడ్డి పరిశీలించారు. పొదలకూరు మండలం తోడేరుచెరువులో ఈతకెళ్లి ఆరుగురు యువకులు మృతి చెందారు. యువకులు బావులు చెరువులలో ఈతకు వెళ్లొద్దని సూచించారు. ఆయనవెంట ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి ఉన్నారు.

వియాని హోమ్స్ సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-కోవూరు : కరోనా సమయంలో సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా వియాని చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని ఎంపిడిఒ శ్రీహరి పేర్కొన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయంలో మంగళవారం 70 మంది అనాథలు, వికలాంగులకు పౌష్టికాహార వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సిస్టర్ రమ, సంఘమిత్ర అధ్యక్షురాలు సుగుణమ్మ, ఎపిఎం వెంకట్ స్వామి పాల్గొన్నారు.

ప్రత్యేక బస్ సర్వీసులు

ప్రజాశక్తి-కావలి : కావలి ప్రాంత ప్రజల చిరకాల కోరిక మేరకు ప్రతి పౌర్ణమికి అరుణాచలం గిరిప్రదక్షిణకు వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేస్తున్నట్లు ఎపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. మొదటిగా మార్చి 6వ తేదీన బస్సును నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. సీట్ రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉందని, కావలి ప్రాంత ప్రజలు ఈ సర్వీసును ఆదరించాలని డిఎం శ్రీనివాసులు కోరారు.

మద్దినేనికి యుటిఎఫ్ కృతజ్ఞతలు

ప్రజాశక్తి-ఉదయగిరి : యుటిఎఫ్ కార్యాలయానికి ప్రింటర్ బహూకరించిన మద్దినేనికి ఉదయగిరి యుటిఎఫ్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయగిరి యుటిఎఫ్ నాయకుల కోరిక మేరకు మద్దినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మద్దినేని అశోక్‌బాబు రూ.18 వేల విలువగల ప్రింటర్‌ను బహూకరించారన్నారు. యుటిఎఫ్ కార్యాలయ నిర్వహణలో భాగంగా ప్రింటర్ అవసరాన్ని ట్రస్ట్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన మద్దినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మద్దినేని అశోక్ బాబుకి యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు, కృతజ్ఞతలు తెలిపారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చిలకపాడులో చిలకపాడు చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న సాయిబాబా మందిరంలో షిరిడి నుండి తీసుకొచ్చిన సాయిబాబా పాదుకలకు షిరిడి సాయిమహాస్వామి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ముందుగా పాదుకలను గ్రామంలోని ప్రతి గృహానికి తీసుకెళ్లగా భక్తులు దర్శనం చేసుకున్నారు. సాయిబాబాకు నామకరణం చేసిన మాని మనుమడు ఈ పాదుకలను నిర్మాణంలో ఉన్న మందిరంలో ఉంచగా భక్తులు హారతి కర్పూరం, కొబ్బరి కాయలు కొట్టారు. ట్రస్ట్ సభ్యులు గోవింద వెంకటరమణారెడ్డి, సిద్ధారెడ్డి మోహన్ రెడ్డి, బొగ్గా సుబ్బారెడ్డి, బెంగళూరు దుద్దుగుంట రవికుమార్ రెడ్డి, కె.వి.రమణారెడ్డి, జివి సుబ్బారెడ్డి నిర్వహించారు.

ఎంఎల్‌సి అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశీర్వదించిన తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థి శ్యాంప్రసాద్ రెడ్డిని గెలిపించాలని ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం షాదీ మందిరంలో నాలుగు మండలాల వైసిపి ఆత్మీయసమ్మేళన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అక్కి భాస్కర్‌రెడ్డి, ఎడిసిసి బ్యాంక్ డైరెక్టర్ ట్రీటీ సలీం, చింతరెడ్డి సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షులు కల్లూరి రమణారెడ్డి, గురువారెడ్డి, వాక్‌బోర్డ్ డైరెక్టర్ గడియాళ్ళ సాల్మన్, ఉప సర్పంచ్ మూర్తిజా హుస్సేన్, ఎంపిటిసి గిల్లకుళ్ల తిరుపతయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు సలాం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : వైసిపి పట్టభద్రుల అభ్యర్థిగా వైసిపి తరఫున పోటీ చేస్తున్న తనను గెలిపించాలని పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీధర్ గార్డెన్స్ వైసిపి నియోజకవర్గ పరిశీలకులు సింగ సాని రుద మోహన్, ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పట్టణ కన్వీనర్ అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కేత వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సర్దార్, కొండ వెంకటేశ్వర్లు, ఐ.వి.రమణారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : వైసిపి ఎంఎల్‌సి అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని జలదంకి మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ కోరారు. మంగళవారం వింజమూరులో ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆమె హాజరయ్యారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : తూర్పు రాయలసీమ వైసిపి ఎంఎల్‌సి అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌ను జెసిఎస్ ఉదయగిరి మండల కన్వీనర్ కల్లూరు కృష్ణారెడ్డి సత్కరించారు. మంగళవారం స్థానిక షాదీ మందిరంలో నియోజకవర్గం మండలాల్లోని పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ మేరకు శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిని శాలువా పూలమాలలతో సత్కరించారు.

జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

ఎస్ఆర్‌పురంలో...

ప్రజాశక్తి-సీతారామపురం : విద్యార్థి దశ నుండే చిన్నారులు సైన్స్‌పై మక్కువ పెంచుకొని శాస్త్రవేత్తలుగా తయారవ్వాలని వేదగర్భ పాఠశాల కరస్పాండెంట్ బొల్లు రామ్మోహన్ ఆశించారు. మంగళవారం స్థానిక వేదగర్భ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాలలో సైన్స్‌కు సంబంధించి ప్రయోగాలు నమూనాలు ప్రాజెక్టులు ఆకర్షించాయి. ప్రయోగాలు చేసిన వారిలో ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. అడ్మినిస్ట్రేటర్ బ్రహ్మయ్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ఓగూరు వాండ్లపల్లి ఉన్నత పాఠశాల, కస్తుర్భా బాలికా విద్యాలయ్యాల్లో మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వ హించి విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. మండల యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి గొడ్లవెటి వెంకటేశ్వర్లు, కోశాధికారి సి.హెచ్.ప్రతాప్, ప్రధానోపాధ్యాయుడు కొండయ్య, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని నార్త్ మోపూరు సమీపంలోని ఇందుపూరు, పురిణి క్రాస్‌రోడ్డు వద్దనున్న డిఎస్ఆర్ ట్రస్ట్‌లోని ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవ పురస్కరించుకొని అకడమిక్ ఫేర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తహశీల్దార్ శ్రీరామకృష్ణ, ఎంఇఒ నాగేశ్వర రావు, ట్రస్ట్ నిర్వాహకులు దేవిరెడ్డి దశరథ రామిరెడ్డి పాల్గొని విద్యార్థులు ఏర్పాటుచేసిన ప్రాజెక్టులను క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యతను సైన్స్ దినోత్సవం నాడు చూపించారని హర్షం వ్యక్తం చేశారు. ఉన్నత విద్యను అభ్యసించి మున్ముందు ఎన్నో ప్రయోగాలు చేయాలని ఆకాంక్షించారు. ట్రస్ట్ అడ్మిన్ మేనేజర్ ఇందుపూరు అనిల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ చైర్మన్ దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు విచ్చేసి వారి ప్రతిభను కనపరచడం పట్ల చైర్మన్ ధన్యవాదాలు తెలిపారని తెలియజేశారు. కార్యక్రమంలో కొప్పు శ్రీనివాసులు, ప్రిన్సిపల్ రమణ ప్రసాద్, బండ్ల రవీంద్ర తదితరులున్నారు.

ప్రజాశక్తి మర్రిపాడు : స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మంగళవారం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శివజ్యోతి మాట్లాడుతూ సర్ సివి రామన్ ఎఫెక్ట్ కనుగొని ప్రపంచ వైజ్ఞానిక రంగంలో భారతదేశ కీర్తి బావుటాను ఎగరవేసిన సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. తుదిశ్వాస వరకు శాస్త్రాన్వేషణలో గడిపిన దార్శనీకుడు సివి రామన్ అని, ద్రవాలపై పడిన కాంతి కిరణాలు ఎలా పరిక్షేపణం చెందుతాయో తెలిపే పరిశోధన ఫలితమే రామన్ ఎఫెక్ట్ అని అన్నారు. విద్యార్థులు స్వతహాగా తయారుచేసిన ఎలక్ట్రిక్ కార్లు, అందమైన గృహాలు ఈ సైన్స్ ప్రయోగాల ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. విద్యార్థులు ప్రశ్నించడం, పరిశీలించడం, పరిశోధించడం అలవర్చుకొని విజ్ఞానశాస్త్ర రంగంలో అన్వేషణలు చేయాల్సిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : జాతీయ సైన్స్ డే దినోత్సవ సందర్భంగా మంగళవారం కొత్తూరు జివి కె చిన్మయ విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యాలయంలో ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనను బ్రహ్మచారి శ్రీ హర్షసాయి ప్రారంభించారు. విద్యార్థులు తయారు నమూనాల అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం బ్రహ్మచారి శ్రీ హర్షసాయి మాట్లాడుతూ సైన్స్ మన దైనందిన జీవితంలో ఒక భాగమని మనం గమనించ గలిగితే చేసే ప్రతి పనిలోనూ సైన్స్ దాగి ఉందని తెలిపారు. ప్రశ్నించే తత్వం నుంచి శాస్త్రం అనేది జనించిందని ఆలోచనలో సమాధానం ఉందని సైన్స్ అధ్యాపకులు తెలిపారు. రసాయనిక చర్యలు జరిగే తీరును విద్యార్థులు ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపారు. విద్యార్థులు చేసిన నమూనాలో ఉత్తమమైన వాటికి బహుమతులను ప్రదానం చేశారు. సైన్స్ ఒలింపియాడ్‌లో ఉత్తమ ప్రదర్శన చూపిన విద్యార్థులకు బంగారు పతకాలను అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులు చేసిన ఆలోచనాత్మక నాటిక అందరినీ అలరించాయి. ఉపాధ్యాయులు ప్రసాద్, రవికాంత్, శ్రీమతి జె ప్రదీప, కె నీరజ, టి వేదవతి, జి శివప్రియ, పి పద్మలత, విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరులో...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని ఎస్‌సి బాయ్స్ హాస్టల్ విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవ ఆవశ్యకతను గురించి విద్యార్థులకు వివరించారు. సర్ సివి రామన్ చిత్రపటానికి నివాళులర్పించారు. హాస్టల్ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. జెవివి నాయకులు మాట్లాడు తూ సైన్స్ మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి మురళి, హరికృష్ణ, ఆత్మకూరు మండలం అధ్యక్ష కార్యదర్శులు ఒంటేరు మల్లికార్జున, మురళి, యుటిఎఫ్ సీనియర్ నాయకులు సురేష్, సంక్షేమ అధికారి స్పందన పాల్గొన్నారు.

ఆత్మకూరులోని ప్రగతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మంగళవారం ఎస్.రామమోహన్‌రెడ్డి ఆధ్వర్య ంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా న్యాయ నిర్ణేతలుగా వి.నారాయణరావు, సి.వెంకట సుబ్బయ్య వ్యవహరించారు. అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ వి రమణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

కస్తూరిదేవి స్కూల్లో...

ప్రజాశక్తి-నెల్లూరు : పట్టణంలోని కస్తూరిదేవి స్కూల్లో జాతీయ సైన్స్ దినోతవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు చేసిన నమూనాలు, ప్రయోగాలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చుట్టుపక్కల ఉన్న పాఠశాల నుంచి కూడా వచ్చి అన్నింటిని తిలకించి విద్యార్థులను మెచ్చుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఆర్‌పి ప్రసన్న మేడమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సివి రామన్‌ను పిల్లలందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతిభకు పేదరికం అడ్డురాదని రామన్ నిరూపించారు. స్కూల్ ఎఒ నరేష్, ఉపాధ్యాయులను, పిల్లలందరినీ అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వనజ, ఉపాధ్యాయులు కామేశ్వరి, యు.రమణమ్మ, నాగలక్ష్మీ, లిల్లీ సైమన్, లీలావతి, ఉమా మహేశరి, శశిరేక, మమత తదితరులు పాల్గొన్నారు.

కావలిలో...

ప్రజాశక్తి-కావలి: పట్టణ జనవిజ్ఞాన వేదిక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రెడ్‌క్రాస్ భవనంలో ఘనంగా సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఫిబ్రవరి 13వ తేదీ నుండి 28వ తేదీ వరకు నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ పోటీలు-వారోత్సవాలు, మంగళవారం 28వ తేదీ చివరగా సైన్స్ దినోత్సవం నాడు విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇప్పటి వరకు జరిగిన, వివిధ పోటీలలో 30 పాఠశాలల నుండి 150మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులతోపాటు, రెండు ప్రత్యేక పార్టిసిపేషన్ బహుమతులను ప్రతి పోటీకి అందజేశారు. వైజ్ఞానిక ప్రదర్శనలను, వర్కింగ్ మోడల్స్‌గా తయారుచేసి తీసుకొచ్చి విద్యార్థుల్లో దాగియున్న సృజనాత్మక శక్తి బయటపడి, జనవిజ్ఞాన వేదిక ఆశయం ప్రకారం భావి శాస్త్రవేత్తలు దేశానికి తయారై వస్తున్నట్లు అనిపించిందని జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బి.రవికుమార్, అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక బాధ్యులు సి.కల్లయ్య, జి.కల్యాణి, సి.శారద, కోటేశ్వరరావు, జాన్, షేక్ రఫి, జానకిరామ్, ఖాదర్ బాషా, తదితరులు విధులు నిర్వహించారు. న్యాయనిర్ణేతలుగా, డాక్టర్ రేవంత్, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ వెంకటేశ్వర్లు, పి.భారతి వ్యవహరించారు. వారికి జనవిజ్ఞానవేదిక కృతజ్ఞతలు తెలియజేశారు. తదుపరి, కావలి రెడ్‌క్రాస్ భవనంలో జాతీయసైన్స్ దినోత్సవ, కార్యక్రమంలో, వక్తల ప్రసంగం, వివిధ అంశాలలో, గెలుపొందిన విజేతలకు, బహుమతి ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల రాము, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కామంచి సుబ్బారావు మాట్లాడుతూ భావితరం శాస్త్రవేత్తలను తయారు చేయడంలో జనవిజ్ఞానవేదిక సత్సంకల్పంతో చేస్తున్న ప్రయత్నాలు తప్పక నెరవేరుతాయన్నారు. గౌరవాధ్యక్షులు డాక్టర్ రవికుమార్, సెక్రెటరీ గాదిశెట్టి.హరనాధ్, ఉపాధ్యక్షులు జానకిరామ్, జాయింట్ సెక్రెటరీ ఖాదర్ బాషా ప్రధాన వక్తలుగా పాల్గొన్నారు. ముందుగా శాస్త్రవేత్తలు విచిత్రవేషధారణ పోటీలు జరిగాయి. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా గణపతిరాజు.మారుతీరావు, ఎమ్.చంద్రశేఖర్ వ్యవహరించారు. సభానంతరం పోటీల విజేతలకు బహుమతులుగా మొమెంటోలు, జనవిజ్ఞాన వేదిక ప్రచురిత విజ్ఞాన పుస్తకాలు, అందరకూ ప్రశంసాపత్రాలను అందజేశారు. పోటీలలో న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన ప్రతిఒక్కరికీ మెమెంటోలను ఇచ్చి సత్కరించారు.

ప్రజాశక్తి-కావలి : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురష్కరించుకొని కావలి పట్టణంలోని వెంగళరావునగర్‌లో ఉన్న క్రాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో మంగళవారం సైన్స్ ఫేర్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలిలోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మంగళవారం డాక్టర్ ఎం.సుశీల, సహాయ ఆచార్యులు, జంతు శాస్త్ర విభాగం వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ శివ శంకర్ రెడ్డి, డాక్టర్ వి.శైలజ, సహాయ ఆచార్యులు జంతుశాస్త్ర విభాగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. అన్ని సైన్స్, విభాగాల విద్యార్థు లు, అధ్యాపకులు పాల్గొని జయప్రదం చేశారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : నేషనల్ సైన్స్ డే సందర్భంగా వరికుంటపాడు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తన సిబ్బందితో కలిసి సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయనను స్మరించుకున్నారు. తదుపరి విద్యార్థులకు, క్విజ్ పోటీలు, సైన్స్‌కు సంబంధించిన ముగ్గుల పోటీలు, చిత్రపటాలు పలు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులురెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్క విద్యార్థి బాగా కష్టపడి చదివి జరగబోయే పరీక్షల్లో ఉత్తీర్ణులుగా పరీక్ష పాస్ అవ్వాలని తెలిపారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు బాగా కష్టపడి చదవాలని పరీక్షల్లో ప్రథమస్థానంలో రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయంలో మంగళవారం సర్.సివి.రామన్, చిత్రపటానికి పూలమాలవేసి సైన్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు మాట్లాడు తూ రామన్ ఎఫెక్ట్ పరిశోధన ఫలితాన్ని సర్. సివి.రామన్, ధ్రువపరిచిన రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందని విద్యార్థులకు తెలిపారు. అనంతరం పలు విద్యార్థులు, సైన్స్‌కు సంబంధించి పలు నమూనాలను, ప్రాజెక్టులను, ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మమ్మ, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉదయగిరిలో...

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం, అప్పసముద్రం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సివి రామన్ చిత్ర పటానికి పూలాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సెయింట్ మేరీస్ ఫాదర్ సుదర్శన్ మాట్లాడుతూ తమ కళాశాలలో వందకు పైగా వివిధ రకాల ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారన్నారు. అలాగే అపసముద్రం ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంప్లెక్స్ స్థాయి విజ్ఞాన ప్రదర్శనలో 60 నమూనాలను విద్యార్థులు గణితం, సైన్స్ ఇంగ్లీష్‌లలో ప్రదర్శనలను ప్రదర్శించారు. కాంప్లెక్స్ స్థాయి పాఠశాల, దాసరపల్లి ప్రాథమికోన్నత పాఠశాల, అప్పసముద్రం రెండు పాఠశాలలు, చవటపల్లి ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ సమస్యల పరిష్కారానికి పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులను గెలిపించాలని ప్రజాసంఘాల నాయకులు మంగళవారం పట్టణ వీధుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకు వెంకటయ్య మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఉద్యోగ సంఘాలు దుర్భర పరిస్థితులు ఎదుర్కోబోతున్నారని సమస్యల పరిష్కారానికి ప్రతిఒక్కరూ పిడిఎఫ్ ఎంఎల్‌సి పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లురెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిలను మొదటి ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు. కృష్ణ, కళ్యాణి, తదితర ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎసి కాలనీకి చెందిన చెలమచెర్ల కల్లయ్య, మరొక ఇద్దరి బాధ్యతలకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ఆర్థికసాయం అందజేశారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని దుత్తలూరు మండలం కమ్మవారిపాలెం గ్రామంలో ఎసి కాలనీలో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైన ఇల్లు సర్వం కోలిపోగా ఈ విషయం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ దృష్టికి గ్రామస్తులు తీసుకుపోగా ఈ సందర్భంగా ఆయన సంఘటన స్థలాన్ని పరిశీలించి కల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి రూ.25వేలు తక్షణ నగదు సహాయం అందించారు. గుండె జబ్బుతో మంచాన ఉన్న వేలూరు వెంగయ్య భార్య వెంకాయమ్మకు రూ.10 వేలు పసిబిడ్డ తల్లి భర్తతో విడిపోయి ఇబ్బందులతో ఒంటరిగా జీవిస్తున్న కోట నందినికి రూ.10 వేల తక్షణ ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఏలూరి హనుమంత నాయుడు, ఏలూరి అంజయ్య నాయుడు, అనంతయ్య నాయుడు, కూచి జయరామయ్య కత్తి సుధాకర్, చిన్న అంజయ్య, నూటేటి ఓబయ్య నాయుడు, ఇర్ల సుధాకర్, ఏలూరు తిరుపతయ్య, ఇర్ల తిరుపాల్, మాలకొండయ్య పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు రూ.26వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనంగా రూ.26వేలు వేతనం కల్పించాలని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఎఎస్‌పేటలో సిఐటియు మండల కార్యదర్శి ఫయాజ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు నాయకురాలు రూత్‌అమ్మ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎఎస్‌పేటలో ఆటో డ్రైవర్లకు ఆటోస్టాండు లేనందున ఎక్కడ ఆపాలో తెలియడం లేదన్నారు. అంగన్‌వాడీలకు పనిభారం పెరిగిందన్నారు. నెలనెలా జీతాలు ప్రభుత్వం నుండి రావడం లేదని, దాంతో ప్రతినెలా అంగన్‌వాడీ కేంద్రాల బాడుగులు కట్టలేని పరిస్థితిలో ఉన్నారని ఆమె తెలిపారు.

కోర్టు ఆదేశాల ప్రకారం అంగన్‌వాడీలకు రూ.26వేల జీతం అందించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. రానున్న ఎంఎల్‌సి ఎన్నికల గురించి సమావేశంలో చర్చించారు. అనంతరం ఎఎస్‌పేట ఆటో యూనియన్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు గౌస్‌బాషా, ఆటో యూనియన్ నాయకులు షేక్ ఇస్మాయిల్, జిల్లా నాయకులు శివన్న, అంగన్‌వాడీ నాయకురాలు రుత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి బెల్లం వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట: కొండ బిట్రగుంట గ్రామంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రసాదానికి అవసరమయ్యే 60 కేజీల బెల్లంను ప్రాథమిక పాఠశాల సిబ్బంది మంగళవారం ఆలయ ఈవో రాధాకృష్ణన్‌కు అందజేశారు. పాఠశాల హెచ్ఎం మద్దులూరి ప్రసాదరావు, ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియో

ప్రజాశక్తి-పొదలకూరు : మండలంలోని తోడేరులో జరిగిన పడవ ప్రమాదంలో మతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చొరవతో ఒక్కో కుటుంబానికి రూ.5లక్షల వంతున సిఎం జగన్మోహన్‌రెడ్డి ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఆదివారం సాయంత్రం చెరువులో పడవలో షికారుకు వెళ్లిన పదిమంది వ్యక్తుల్లో నలుగురు సురక్షితంగా బయటపడగా, మరో ఆరుగురు గల్లంతయి మృతి చెందిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మంత్రి కాకాణి సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

చట్టాలను దుర్వినియోగం చేయొద్దు

ప్రజాశక్తి-కావలి

సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రాజకీయ ప్రత్యర్థులపై ఎస్‌సి ఎస్‌టి చట్టాలను ఉపయోగించి ఆ చట్టాలను దుర్వినియోగం చేస్తున్నారని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. మంగళవారం కావలి పట్టణంలోని ఆర్.డి.ఒ కార్యాలయంలో ఎస్‌సి ఎస్‌టి చట్టాలను దుర్వినియోగం చేయడం అన్యాయమని ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రాజకీయ ప్రత్యర్థులపై ఎస్‌సి ఎస్‌టి చట్టాలను ఉపయోగించి కటకటాలపాలు చేస్తున్నారన్నారు. ప్రతి సంఘటన వెనుక 10 ఎస్‌సి ఎస్టిఇ చట్టాలు ప్రయోగిస్తున్నారని గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లోనూ ఎంపిటిసి ఎన్నికల్లోనూ పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ ప్రత్యర్థులపై చట్టాలను ప్రయోగించి 307 సెక్షన్లు జోడించి కక్షలు తీర్చుకుంటున్నారన్నారు. యానాది సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ, ఉప్పు మోహన్‌రావు, జె విజయరత్నం, వాసు, మస్తానయ్య, వీర రాఘవులు, ఎం.శ్రీనివాసులు, కే.పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆత్మకూరులో టైలర్స్ డే

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని సత్రం సెంటర్ నుండి బి.ఎస్.ఆర్ సెంటర్ వరకు సభ్యులందరూ పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. మొదటగా సత్రం సెంటర్లోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసే నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ బస్టాండ్ వరకు మేళతాళాలు బాణసంచాలతో తమ ఆనంద కేరింతల నడుమ టైలర్స్ ఐక్యత వర్థిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బిఎస్ఆర్ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగించి అక్కడ తమ సమస్యల గురించి ప్రసంగించారు. కార్యక్రమంలో కార్యవర్గ పెద్దలు గౌస్ మొహిద్దీన్, రవూఫ్, శ్రీను, రఫీ, ఇంతియాజ్, గోరి సుల్తాన్, రహీం, గోపాల్ తదితరులు హాజరయ్యారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : నేషనల్ టైలర్స్ డే సందర్భంగా మండల కేంద్రంలో మంగళవారం స్థానిక ఎటిఎఫ్, టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక దర్గా సెంటర్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు టైలర్ల ఐక్యత వర్థిల్లాలి అనే నినాదంతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు కోడ్ ఉన్నందున ర్యాలీలు నిర్వహించారని టైలర్స్‌కు తెలపడంతో వారు తమ సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని రిసర్వే డిప్యూటీ తహశీల్దార్ సతీష్‌కు అందజేశారు. కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ మండల కార్యవర్గం షేక్ జంషీద్, పి.బాబు, భాస్కర్, మురళి, నయీమ్, అలీం, అల్లాభక్షు, ఖాదర్‌బాషా, సాదిక్, ఇందాద్, పెద్ద సంఖ్యలో టైలర్లు పాల్గొన్నారు.

ఎపిఎన్‌జిఒ మహిళా విభాగం ఎన్నిక

ప్రజాశక్తి-కలిగిరి

వింజమూరు తాలూకా ఎపిఎన్‌జిఒ ప్రెసిడెంట్ వెలుగోటి మధు ఆధ్వర్యంలో మంగళవారం పాత గవర్నమెంట్ హాస్పిటల్‌లో వింజమూరు తాలూకా మహిళా విభాగం కార్యవర్గం ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా జిల్లా వైస్ ప్రెసిడెంట్ కరుణమ్మ, మహిళా విభాగం జిల్లా చైర్ పర్సన్ చిన్నమ్మ, సిటీ జాయింట్ సెక్రటరీ సంసద్దీన్ పాల్గొన్నారు. ఎపిఎన్‌జిఒ మహిళా సంఘం వింజమూరు చైర్ పర్సన్‌గా జయలక్ష్మి, కోచైర్ పర్సన్‌గా సుజాత, కన్వీనర్‌గా సుభాషిణి, కోకన్వీనర్‌గా అరుణ, ట్రెజరర్‌గా రాధ, వైస్ చైర్‌పర్సన్లుగా సుజాత, కోమలదేవి, రాజేశ్వరి, జాయింట్ కన్వీనర్‌గా సుజాత, శిరీష ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మండల ట్రెజరర్ ఎస్‌కె.షఫీ, చిన్నయ్య, గురవయ్య పాల్గొన్నారు.

మహారాజ శ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 331 / 2021

Derangala Audinarayana ....వాది
Vs
To,
Nellipudi Ashok, S/o. Bhaskar, (Employee), D.M & H.O. Office, Nellore, S.P.S.R. Nellore District . ...ప్రతివాది

NOTICE

పై నెంబరు దావాలో వాది ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తము రూ. 84, 280/- లుకు దావా దాఖలు చేసియున్నారు. గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు పలుమార్లు నోటీసులు జారీ చేసినా వాటిని మీరు స్వీకరించలేదు. కావున పై దావా నోటీసు నిమిత్తము తేది. 29.03.2023న వాయిదా వేసి వున్నారు. కావున వాయిదా రోజు మీరు స్వయంగా కాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో ఉదయం 10 గం॥లకు హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకోవలసినది. లేని యెడల దావా మీ పరోక్షములో తీర్మానించబడును.

Hg: 29.03.2023 ఇట్లు,
యస్. శ్రీనివాసులు
వాది తరపుఅడ్వకేటు, గూడూరు,
సెల్ :9440503886

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు
ఓ.ఎస్.నెంబర్ 196/2010

అక్కల వెంకటేశ్వర్లు .....వాది
మరియు
ది బ్రాంచ్ మేనేజర్ ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ వగైరాలు ... ప్రతివాది

నోటీసు

To
అక్కల వెంకటసుజాత,
డాటర్ ఆఫ్ వెంకటసుబ్బయ్య ,వైఫ్ ఆఫ్ మోహన్,
బుచ్చిరెడ్డిపాలెం గ్రామం మరియు మండలం,
నెల్లూరు జిల్లా

పైనెంబర్ దావాలో 8వ ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసు పంపించి నను మీకు నోటీసు జారీ కానందున శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం తేదీ 10-03-2023 న కు వాయిదా వేసిఉన్నారు ఆ రోజు ఉదయం 10:30 కి మీరు స్వయంగా గాని మీ లాయర్ గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు లేని యెడల వాది మీ పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
నాగిశెట్టి మోహన్ దాస్
మామిడాల మనోహర్
న్యాయవాదులు,ఒంగోలు

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: NAGARI
I.A. No. 301 / 2021, O.S.No.98 / 2021

Between:
BadiAnasuya ...Petitioner
And
K.Madhan Kumar and others ...Respondents

NOTICE TO THE RESPONDENT NO.2

To,
S.Swapna Priya,
W/o. Late Siva,
Residing at Nilagiri Sangam,
Moolapeta, Nellore City,
S.P.S.R. Nellore District.

Please take Notice that the above petition filed by the petitioner against you on the file of the Hon'ble Junior Civil Judge, Nagari. The said case is posted for your notice on 09.03.2023. If you failed to appear in person or through an Advocate on 09.03.2023 at 10.00 A.M before the said Court, thus the matter will be decided as ex-parte.

This is the order of the this Hon'ble Court
SRI B.V.CHALAPATHI. B.Sc, B.L,
SRI D.RAJASEKHAR
Mobile No.95020 22862
ADVOCATES FOR PETITIONER

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: NAGARI
O.S.No, 98 / 2021

Between:
BadiAnasuya ...Plaintiff
And
K.Madhan Kumar and others ...Defendant

NOTICE TO THE DEFENDANT NO.2

To,
S.Swapna Priya,
W/o. Late Siva,
Residing at Nilagiri Sangam,
Moolapeta, Nellore City.
S.P.S.R. Nellore District

Please take Notice that the above case filed by the plaintiff against you on the file of the Hon'ble Junior Civil Judge, Nagari. The said case is posted for your notice on 09.03.2023, If you failed to appear in person or through an Advocate on 09.03.2023 at 10.00 A.M before the said Court, thus the matter will be decided as ex-parte.

This is the order of the this Hon'ble Court
SRI B.V.CHALAPATHI, B.Sc. B.L,
SRI D.RAJASEKHAR
Mobile No.95020 22862
ADVOCATES FOR PLAINTIFF